# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- కృష్ణన్న హయాంలోనే సామాజిక సేవా కార్యక్రమాలు
- విద్య, వైద్యం, సంక్షేమాన్ని ప్రజలకందించాం..
- ఆరు గ్యారెంటీలను నమ్మితే గోస పడ్డట్లే..
- ఎన్నికల ప్రచారంలో బండ్ల జ్యోతి


కొత్తపాలెంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

ధరూరు, అక్టోబర్ 19 : గద్వాల నియోజకవర్గం బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆమె ధరూర్ మండలం లోని కొత్తపాలెం, కొత్తపాలెం తండా, కోతుల గిద్ద, ర్యాలంపాడు, ఓబులోనిపల్లి, మార్లబీడు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి రెండోసారి కృష్ణమోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో అసెంబ్లీకి పంపాలని కోరారు. కృష్ణన్న హయాం లోనే గద్వాల నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలు మొదలయ్యాయని తెలిపారు. పేదల కోసం ఐదు రూపాయలకే భోజనం, విద్యార్థుల పోటీ పరీక్షలకు ఫీజు లేకుండా కేసీఆర్ స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ ఇప్పించామన్నారు. ప్రతి పాఠశాలలో కృష్ణన్న సామాజిక సేవా కార్యక్రమాలు నడుస్తున్నాయన్నారు. ఆరు గ్యారెంటీలతో వచ్చే టూరిస్ట్ నాయకులతో జాగ్రత్తగా ఉండాలని, వారి మాటలు నమ్మితే మళ్లీ గోస తప్పదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, నాయకులు, మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.


కోతులగిద్దలో మాట్లాడుతున్న బండ్ల జ్యోతి

# పదవి కోసమే బహుజనవాదం

- ప్రతిపక్షాలను ప్రజలు నమ్మొద్దు : ఎమ్మెల్యే బండ్ల తనయుడు సాకేత్‌రెడ్డి


వృద్ధురాలితో మాట్లాడుతున్న సాకేత్‌రెడ్డి

గట్టు, అక్టోబర్ 19 : పదవి కోసమే కొందరు బహుజనవాదాన్ని నెత్తినెత్తుకున్నారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తనయుడు సాకేత్‌రెడ్డి విమర్శించారు. 'ఇంటింటికీ కృష్ణన్న' పేరిట సాకేత్ రెడ్డి ఎల్లందొడ్డిలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని ఆంజనేయ స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పాలకులు సొంత పనులు చూసుకున్నారే తప్పా ప్రజా సంక్షేమం, ప్రజల బాగోగులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ ఏర్పడ్డాకే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్‌ను మరోసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధిక, ఉపసర్పంచ్ సువార్తమ్మ, గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, పీఏసీసీఎస్ చైర్మన్ వెంకటేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బస్వరాజు, నాయకులు గోవిందు, రాఘవేంద్రగౌడ్, ఆవుల ఆంజనేయులు, రామకృష్ణనాయుడు, తదితరులు పాల్గొన్నారు.


ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్న సాకేత్‌రెడ్డి

## బాధిత కుటుంబానికి పరామర్శ

మల్దకల్, అక్టోబర్ 19 : మండలంలోని మల్లెందొడ్డికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వెంకట్రామిరెడ్డి(50) గుండెపోటుతో బుధవారం రాత్రి మృతి చెందాడు. ఈమేరకు బూరెడ్డిపల్లి సర్పంచ్ జ్యోతి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఓదార్చి పార్టీ పరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆమె వెంట ధరూర్ జెడ్పీటీసీ పద్మ, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవి అలంకరణలో..

మల్దకల్, అక్టోబర్ 19 : ఆదిశిలాక్షేత్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారు గురువారం అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అలాగే రాత్రి కుంకుమార్చన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి అలంకరణలో శ్రీనివాసులు, మనసాని నాగరాజు, సభ్యులు ఇల్లూరు నాగరాజు, అశోక్ శెట్టి, నరహరి వెంకటేశ్, ప్రవీణ్, నర్సింహ్మయ్య శెట్టి, పద్మనాభంతోపాటు పలు గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.


మల్దకల్‌లో అన్నపూర్ణాదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి మాత

# బ్యాంకులకు నగదు బదిలీ

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల, అక్టోబర్ 19 : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేరళ నుంచి యూబీఐ హైదరబాద్‌కు నగదు బదిలీ చేస్తున్నారని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. సమాచారం అందిన వెంటనే జిల్లా నుంచి ఆర్డీవో, లీడ్ బ్యాంక్ మేనేజర్, డీఎస్పీతో సంబంధిత శాఖ అధికారులు విచారణ చేయడానికి కంటెయినర్ ఉండే స్పాట్‌కు వెళ్లారని తెలిపారు. నగదుకు సంబంధించిన పత్రాలు చూసిన తర్వాత యూబీఐ వారితోపాటు ఎస్ఎల్‌బీసీ నోడల్ అధికారి, రాష్ట్రస్థాయి ఇన్‌కం ట్యాక్స్ అధికారులతో మాట్లాడిన తర్వాత అది రిజర్వ్ బ్యాంక్ ద్వారా వచ్చిన నగదని గుర్తించి పోలీస్ ఎస్కార్ట్ పెట్టి నగదును యూబీఐ బ్యాంక్ హైదరబాద్‌కు చేరినట్లు నిర్ధారించినట్లు కలెక్టర్ తెలిపారు.

# జూరాలకు నిలకడగా వరద

ధరూరు, అక్టోబర్ 19 : జూరాల ప్రాజెక్ట్‌కు వరద స్వల్పంగా కొనసాగుతున్నది. ఇన్‌ఫ్లో 4వేల క్యూసెక్కులు ఉండగా అవుట్‌ఫ్లో 3,993 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 7.462 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.755 టీఎంసీలు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.

# అధ్యక్ష, కార్యదర్శులను మార్చాలి

- డీపీఎం విలాస్‌రావు

మల్దకల్, అక్టోబర్ 19 : మండలంలోని ఆయా గ్రామాల్లోని మహిళా సంఘాల గ్రామ కమిటీలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శుల స్థానాల్లో కొత్త వారిని నియమించాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు మేనేజర్ విలాస్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో ఏపీఎం సాంబశివుడు అధ్యక్షతన సీసీలతో సమావేశమై మాట్లాడారు. మండలంలోని ఆయా గ్రామ సంఘాలకు కొన్నేండ్లుగా అధ్యక్ష, కార్యదర్శులుగా పనిచేస్తున్నారని, వీరి స్థానంలో కొత్త వారిని ఎన్నుకోవాలని సీసీలకు సూచించారు. అలాగే 6 నెలల్లో బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించేందుకు టార్గెట్ ఇచ్చారని, ఈ నెలాఖరులోగా ప్రతి ఒక్క సీసీ లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో మరిన్ని కొత్త మహిళా సంఘాలను గుర్తించి వారికి 6 నెలల తర్వాత బ్యాంకు రుణాలు ఇప్పించాలన్నారు. ప్రతి నెలా బ్యాంకు రుణాలు చెల్లించేవిధంగా సంఘాల సభ్యులకు వివరించాలన్నారు. అర్హత కల్గిన ప్రతి సంఘానికి రుణాలు ఇప్పించాలన్నారు. ఆనంతరం రికార్డులను పరిశీలించారు. సమావేశంలో సీసీలు జయన్న, రవికుమార్, మల్దకల్, రాజు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సీసీలతో మాట్లాడుతున్న డీపీఎం విలాస్‌రావు

# నేడు మూలా నక్షత్ర దీపోత్సవం


వేంకటేశ్వరస్వామి మూల విరాట్

మల్దకల్, అక్టోబర్ 19 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రుల సందర్భంగా ఆశ్వయుజ శుద్ధ షష్టి సందర్భంగా శుక్రవారం మూలా నక్షత్ర దిపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈవో సత్యచంద్రారెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
**Cont. 7799955358, 7799955357**
NT-MBNR

**WANTED**

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. **Call +91 9059899575, 9885781835, 9398226899**
NT-MBNR

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**PLOT FOR SALE**

★ కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**CHANGE OF NAME**

I, MOHAMMED HASHAM BIN SALAM S/o SALAM BIN ABDUL AZEEZ, R/o H.No: 1-1-81/B/7, Mothinagar, Mahabubnagar Dist, TS-509001, My old Name is MOHAMMED HASHAM S/o SALAM BIN ABDUL AZEEZ, I have changed name as MOHAMMED HASHAM BIN SALAM

**ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది**

**ఎస్. హేమలత** భర్త **ఎస్. వెంకటేశ్ గౌడ్,** వయస్సు: 45 సం||లు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, ఇ.నెం: 2-48, రాజనగర్ గ్రామము, వనపర్తి మండలం, వనపర్తి జిల్లా. నా యొక్క ప్లాట్‌కు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నంబర్ 1785/1999 గల డాక్యుమెంట్ తేది: 06/10/2023 నాడు రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి రాజీవ్ చౌక్ SBI Bank కీ వెళ్ళే మార్గ మధ్యలో బైక్ పై నుండి క్రింద పడిపోయాయి, కావున ఇట్టి డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో క్రింది నంబర్‌కు సంప్రదించి తగిన పారితోషికం పొందగలరు.
సెల్: **87909 90658**

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794